

బీచుపల్లిలో శాకాంబరీదేవిగా దుర్గా మాత భక్తులకు దర్శనం ఇచ్చారు. - ఎర్రవల్లిచౌరస్తా



అయిజ పట్టణంలో కాళికాదేవి ఆలయంలో మహిషాసుర మర్దిని రూపంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. - అయిజ



మల్దకల్‌లో అమ్మవారిని వేంకటేశ్వరస్వామి అవతారంలో రూపొందించి పూజలు చేశారు. - మల్దకల్



శాంతినగర్‌లో వెలసిన వాసవీమాతను ఆలయ కమిటీ వారు మహిషాసురమర్దినిగా అలంకరించారు. - శాంతినగర్



ధరూరు మండల కేంద్రంలోని కాళికాదేవి ఆలయంలో అమ్మవారు సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. - ధరూరు



బీచుపల్లిలోని జ్ఞానసరస్వతి ఆలయంలో సరస్వతీదేవి వీరలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. - ఎర్రవల్లిచౌరస్తా



గట్టులో శనివారం లలితా త్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. - గట్టు



ఉండవెల్లిలో మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయంలో దుర్గమ్మ అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. - ఉండవెల్లి

రహదారులు అధ్వానం

- మాటలకే పరిమితమైన హామీలు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



చెన్నిపాడు నుంచి మానవపాడుకు కంకర తేలిన రహదారి

మానవపాడు: ఎన్నికల ప్రజాప్రతినిధుల హామీలు మాటలకే పరిమితమయ్యాయి. ప్రధాన రహదారులు గుంతలతో దర్శనమిస్తున్నాయి. గ్రామాలే అభివృద్ధికి పట్టుగొమ్మలని, అందుకు గ్రామీణ రహదారులు మూలస్తంభాలుగా ఉంటాయి. అలాంటి రహదారులు గుంతలతో పూర్తిగా పాడైపోయాయి. గ్రామీణ రహదారులు పూర్తిగా అధ్వానంగా మారాయి. 'అడుగేస్తే మడుగు' అనే చందంగా గుంతల పరిస్థితి ఉంది. ఒకవైపు కొత్తగా వేసిన రోడ్లపై గుంతలు, మరోవైపు కంకరతేలిన రోడ్లు, ఏ దారిలో వెళ్లిన ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ప్రజలకు ప్రమాదాలు సంభవిస్తున్నా, అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. మండలకేంద్రం నుంచి చెన్నిపాడు, చిన్నపోతులపాడు, పెద్దపోతులపాడు గ్రామాలకు, మానవపాడు నుంచి గోకులపాడు మీదుగా చంద్రశేఖర్‌నగర్, కొర్విపాడు, కలుకుంట్ల, మద్దూరు తదితర గ్రామాలకు కొత్తగా వేసిన బీటీ రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైంది. చండూరు, బోరవెల్లి, పల్లెపాడు గ్రామాల మధ్య రోడ్లు గుంతలమయంగా ఉన్నాయి. గుంతలమయంగా మారిన రోడ్లకు మరమ్మతు పనులు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారులకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

రోడ్డు నిర్మాణం చేపట్టండి



రోడ్లపై గుంతలు ఏర్పడటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. చెన్నిపాడు–మానవపాడు రోడ్డు మార్గం ప్రమాదకరంగా ఉంది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తోంది. రాత్రి సమయాల్లో ప్రయాణం ఆందోళనకు గురిచేస్తోంది. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

\- మద్దిలేటి, చెన్నిపాడు

ప్రయాణం ప్రమాదకరంగా ఉంది



మానవపాడు, చెన్నిపాడు, పెద్దపోతులపాడు, చెన్నిపాడు, అమరవాయి మీదుగా కలుకుంట్లకు వెళ్లే రోడ్డు దుస్థితి అధ్వానంగా ఉంది. చాలా కాలం నుంచి అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఈ విషయం చెప్పినా పట్టించుకోవడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి రోడ్డు నిర్మించేలా చర్యలు తీసుకోవాలి.

\- బజారన్న, మానవపాడు

టెండర్ పిలిచినా రావడం లేదు

రోడ్లపై గుంతలు ఏర్పడిన విషయం వాస్తవమే. గతేడాది కాలం నుంచి మానవపాడు నుంచి పెద్దపోతులపాడు స్టేజీ వరకు ఉన్న రోడ్డుకు 6.9 కిలోమీటర్లు వరకు రూ.1.50కోట్లు వచ్చినా టెండర్‌కు ఎవరూ రావడం లేదు. దీనిపై రూ. 4.23కోట్లకు కలెక్టర్‌కు నివేదికలు పంపించాం. అమరవాయి నుంచి కలుకుంట్ల రోడ్డుకు 5కిలో మీటర్లు రూ.2.36కోట్లు టెండర్ పూర్తి అయింది. రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి.

\- మహేష్, ఏఈ, మానవపాడు

కాంగ్రెస్ వచ్చేది లేదు.. ఇచ్చేది లేదు



ఓటర్లతో మాట్లాడున్న బండ్ల జ్యోతి

ధరూరు: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలిచేదిలేదు, వాళ్లు చెబుతున్న గ్యారంటీ ఇచ్చేది లేదని ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని సోంపురం, మిర్జాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజల ఆశీర్వాదం ఉన్నంత వరకు ప్రతిపక్షాలన్నీ ఏకమైనా ఏమి చేయలేవన్నారు. బీజేపీ పార్టీకి చెందిన మండల ముఖ్య నాయకుడు మిర్జాపురం రాంచంద్రారెడ్డి ఇంటికి వెళ్లి ఈ ఒక్క సారి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మ, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు డీఆర్ విజయ్ కుమార్, నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, వెంకటేశ్వర‌రెడ్డి, వెంకటేష్ నాయుడు, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అబ్రహాం, కురువ శ్రీను, అంజి సాగర్. పురుషోత్తంరెడ్డి, భరత్‌సింహారెడ్డి, భీంరెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

అమరవీరులను స్మరించుకుందాం



నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

అయిజ: పోలీసుల త్యాగాలు మరువలేనివని, ఎల్లప్పుడు పోలీస్ అమరవీరులను స్మరించుకుందామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో పోలీస్ అమరవీరుడు రమేష్ నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడారు. 2006లో అయిజ పట్టణానికి చెందిన సి.రమేష్ పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తూ కొల్లాపూర్‌లో నక్సలైట్ల కాల్పుల్లో వీరమరణం పొందారని అన్నారు. దేశ సరిహద్దుల్లో సైనికులు, దేశంలోపల పోలీసులు వారి ప్రాణాలను పనంగా పెట్టినందుకే ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గ కన్వీనర్ మెడికల్ తిరుమలరెడ్డి, కార్యవర్గ సభ్యులు మాదన్న పాల్గొన్నారు.

పంటలను కాపాడుకోవాలి





మిట్టదొడ్డి స్టేజీ సమీపంలో రహదారిపై దుమ్ము, ధూళి లేవకుండా స్ప్రింకర్లు ఏర్పాటు చేసుకున్న రైతు

గట్టు: విత్తు విత్తుకు మొదలు పంట కోతకొచ్చే దాకా రైతులు పంటలను కాపాడు కోవడానికి రకరకాల అవస్థలు పడుతుంటారు. వర్షాభావం, చీడపీడలు, కూలీల కొరత ఇలా పంటలను కాపాడుకునే క్రమంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కర్నూలు–రాయచూర్ అంతర్రాష్ట్ర రహదారి పక్కన ఉన్న రైతులు మరో సమస్యతో సతమతమవుతున్నారు. అసంపూర్తిగా రోడ్డు నిర్మాణం కారణంగా రోడ్డుపై నిత్యం అనేక వాహనాల రాకపోకలతో విపరీతమైన దుమ్ము ధూళి పంటలను దెబ్బతీస్తుండడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. మిట్టదొడ్డి గ్రామానికి చెందిన రైతు కర్రెప్ప పొలం మిట్టదొడ్డి స్టేజీ సమీపంలో రోడ్డు పక్కనే ఉంది. మూడు ఎకరాల్లో మిరప పంటను సాగు చేశాడు. రూ.2లక్షల దాకా పెట్టుబడి పెట్టాడు. వర్షాలు లేని కారణంగా వాహన రాకపోకలతో రోడ్డు దుమ్మంతా మిరప పంటపై పేరుకుని దెబ్బతింటున్న క్రమంలో రైతు మేల్కొన్నాడు. మిరప పంటకు డ్రిప్పు ద్వారా నీరందిస్తూనే, ప్రతి రోజు రోడ్డు పక్కనే స్ప్రింకర్లను ఏర్పాటు చేశాడు. రోడ్డును స్ప్రింకర్లతో తడుపు తుండడంతో దుమ్ము,ధూళి లేవకుండా పంటను రక్షించుకుంటున్నట్లు రైతు కర్రెప్ప తెలిపారు. రోడ్డు పక్కన పత్తి, మిరప, కంది, వేరుశనగ పంటలను సాగు చేసుకున్న రైతులు దుమ్ము,ధూళి కారణంగా దిగుబడిపై ప్రభావం చూపుతున్నట్లు రైతులు వాపోయారు. అధికారులు రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని వాహనదారులు, రైతులు కోరుతున్నారు.

చింతరేవులలో కోడ్ వర్తించదా?



ధరూరు: మండలంలోని చింతరేవులలో ఎన్నికల కోడ్ కూయలేదా? అని నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు జగదీష్ ప్రశ్నిస్తున్నారు. శనివారం చింతరేవులలో ఎన్నికల ప్రచారానికి వెళ్లగా బీఆర్‌ఎస్‌కు చెందిన అభ్యర్థి పేరు నామమాత్రంగా తుడిచి వేశారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో నేటికీ నామ మాత్రంగానే కోడ్‌ను అమలు చేస్తున్నారని ఆరోపించారు. గోడలపై కనిపిస్తున్న గుర్తులు, పేర్లు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. ఈ విషయమై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

రాజోళి: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాజోళి మాజీ సర్పంచ్, బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీరామ్‌రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే అబ్రహం, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన శ్రీరామ్‌రెడ్డి దశదినకర్మకు వారు వేర్వేరుగా హాజరయ్యారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

బహుజనులకు అవకాశం కల్పించాలి



మాట్లాడుతున్న రంజిత్‌కుమార్

గట్టు: బహుజనులకు రాజ్యాధికారం దక్కాలని, ఓటర్లు తమ ఓటుతో బహుజనులకు రాజ్యాధికారం కట్టబెట్టాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్‌కుమార్ కోరారు. ప్రజాచైతన్య యాత్రలో భాగంగా శుక్రవారం రాత్రి తప్పెట్లమొర్సులో రంజిత్‌కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నడిగడ్డ ప్రాంతంలో ఆత్మగౌరవం లేకుండా అణచబడిన జాతులను మేల్కొల్పడానికి ప్రజాచైతన్య యాత్రను ప్రారంభించినట్లు తెలిపారు. గద్వాల కోటపై బహుజనుల జెండాను ఎగుర వేద్దామన్నారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

హాస్టల్‌కు ప్రహరీ నిర్మించాలి

మల్దకల్: మండల కేంద్రంలోని ఎస్టీ హాస్టల్‌లో కూలిన ప్రహరీని నిర్మించాలని గ్రామస్తులు కో రుతున్నారు. గ్రామానికి దూరంగా ఉన్న ఈ వసతి గృహానికి ప్రహరీ కూలిపోవడంతో రాత్రివేళల్లో మందుబాబులు వసతిగృహంలోకి వెళ్లి పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు కూలిన ప్రహరీ నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో బ్రహ్మోత్సవాలు



అయిజ: పట్టణ శివారులోని బింగుదొడ్డి చెరువు పక్కన వెలసిన స్వయంభు కట్టకింద తిమ్మప్ప స్వామి ఆలయంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. శనివారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేతంగా వేంకటేశ్వరస్వామివారి ఉత్స విగ్రహాలను చంద్ర ప్రభ వాహనంపై ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్థ ప్రసాదాలతోపాటు, అన్నదానం ఏర్పాటు చేశారు.

ఆలయానికి బంగారం వితరణ



కేటీదొడ్డి: మండలంలోని వెంకటాపురంలో కొండపై వెలసిన పాగుంట లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయానికి రాయచూర్‌కు చెందిన లక్ష్మణ్ రావు, రాగిని దంపతులు అమ్మవారికి 4 గ్రాముల మంగల సూత్రం చేయించి దేవాలయ పెద్దలకు అందజేశారు. పాగుంటకు చెందిన భీంరెడ్డి, రాజేశ్వరమ్మ దంపతులు ఆలయానికి 2 గ్రాముల అమ్మవారికి బంగారం కీరిటం ఆలయ సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పెద్దలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మానవపాడు: మండలంలోని పెద్దపోతులపాడు సర్పంచ్ పరిమాళదేవి, భాస్కర్‌రెడ్డి కుమారుడు నాగిరెడ్డి ఉదయం అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందాడు. శనివారం ఎమ్మెల్యే అబ్రహం, జెడ్పీటీసీ రాజు, మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, శంకర్‌గౌడ్, భాస్కర్, వెంకటేశ్వర్లు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

వాహనాల తనిఖీ



కేటీదొడ్డి: ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో పోలీసులు వాహనాలు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. శనివారం మండలంలోని రాష్ట్ర సరిహద్దు నందిన్నె చెక్ పోస్టును ఎక్సైజ్ సీఐ నరేందర్‌రెడ్డి పోలీసుల ఆధ్వర్యంలోని తనిఖీలు చేశారు. సందర్భంగా కర్ణాటక రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి మద్యం, డబ్బులు రాకుండా అధికారులు గట్టి బందోబస్తుతో పాటు తనిఖీలు చేపట్టారు. కార్యక్రమంలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ చక్రవర్తి, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ కృష్ణారెడ్డి, మోహన్‌రెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

వర్షం కోసం రైతుల పూజలు



అలంపూర్‌రూరల్: మండలంలోని వర్షం పడక పోవడంతో పంటలు ఎండిపోయిన రైతులు కాశీపురం రైతుసంఘం ఆధ్వర్యంలో శనివారం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆదిశిలా క్షేత్రంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

మల్దకల్: మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ప్రధాన దేవాలయాల్లో భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వరస్వామి, సద్దలోనిపల్లి కృష్ణస్వామి, కుర్తిరావుల చెర్వు గట్టు తిమ్మప్ప, శేషంపల్లి శివసీతారామస్వామి, చర్లగార్లపాడు వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కొంత మంది భక్తులు స్వామి వారికి దాసంగా నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆదిశిలా క్షేత్రం, కృష్ణ స్వామి ఆలయాలలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు అరవిందరావు, చంద్రశేఖర్‌రావు, మధుసూదన్‌రెడ్డి, సీతారామిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, బాబురావు, ఉరుకుందు, శ్రీను, రంగస్వామి, కృష్ణ ఉన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు



ఉండవెల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



అయిజలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలు

ఉండవెల్లి: మండల కేంద్రంలోని హేమకాంబ అమ్మవారి ఆలయం నుంచి 21 బతుకమ్మలతో చిన్నారులు, మహిళలు ఊరేగింపు నిర్వహించారు. శనివారం అమ్మవారి ఆలయం నుంచి వేంకటేశ్వర్ల స్వామి ఆలయం వరకు బతుకమ్మలతో నృత్యాలు చేస్తూ వెళ్లారు. ఆలయ సభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి, రాముడు, ఖాదర్, మహిళలు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో..

అయిజ: పట్టణంలోని దుర్గానగర్‌లో శనివారం ఐద్వా (అఖిల బారత ప్రజాతంత్ర మహిళా సంఘం) ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క రంగుల పూలతో బతుకమ్మను అలంకరించారు. ఆట, పాటలతో, కోలాటాలతో బతుకమ్మ సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ఆవశ్యకతను తెలిపారు. మహిళలు సంప్రదాయాలను కాపాడుకోవడంతోపాటు ఆత్మ గౌరవం పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో రాధమ్మ, కల్పన, పుష్ప, శైలజ, సుజాత, రాజేశ్వరి, కృష్ణవేణి, రాములమ్మ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



చేరిన వారితో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల రూరల్: మల్దకల్ మండలం దాసరపల్లికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు శనివారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజారెడ్డి, సర్పంచు భరత్‌రెడ్డి, నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, సత్యారెడ్డి ఉన్నారు.

ఇజ్రాయెల్ దాడులు ఆపాలి



మాట్లాడుతున్న చింతరేవుల కృష్ణ

గద్వాల అర్బన్: పాలస్తీనాపై ఇజ్రాయెల్ కొనసాగిస్తున్నా దాడులను ఆపాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి చింతరేవుల కృష్ణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అమెరికా వెన్నుదన్నుగా ఉండడంతో ఇజ్రాయెల్ కండకావరంతో పాలస్తీనాపై దుర్మార్గదాడులు చేస్తోందని, నరమేధం సృష్టిస్తూ ఆస్పత్రులు, స్కూల్స్ మీద బాంబులు వేస్తూ వందలాది మందిని పొట్టన పెట్టుకుందన్నారు. ఐక్యరాజ్యసమితి తీర్మానాలను అమలు చేయాలని, పాలస్తీనా స్వతంత్ర రాజ్యాన్ని గుర్తించాలని, ప్రపంచ దేశాలు వారికి ఆహారం, మందులు అందించాలని కోరారు. ఇజ్రాయెల్ దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీమ్ పాషా, ఐఎఫ్‌టీయూ నాయకులు కృష్ణ, జమ్మన్న, వీరన్న, మద్దిలేటి, గోవిందు ఉన్నారు.

చింతరేవులలో ఇంటింటి ప్రచారం



ఇంటింటి ప్రచారంలో గొంగళ్ల రంజిత్ కుమార్

ధరూరు: మండలంలోని చింతరేవులలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్, ఏఐఎఫ్‌బీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శనివారం ఆయన గ్రామంలోని ఆయా కాలనీల్లో తిరుగుతూ ప్రచారం చేశారు. తనకు కేటాయించిన సింహం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బడుగు బలహీన వర్గాన్ని బల పరచాలని కోరారు. ఒక్కసారి అవకాశం ఇస్తే గద్వాలను అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు బుచ్చిబాబు, లవన్న, గోవిందు, పరుశరాం, జగదీష్, అడివి ఆంజనేయులు, మల్దకల్ పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99516 02829
మహబూబ్‌నగర్ జిల్లా: 90102 34478, 90105 22215, 97051 35557, 90108 69797, జడ్చర్ల: 97051 35557
నాగర్‌కర్నూల్ జిల్లా: 90100 06785
వనపర్తి జిల్లా: 95539 55603
జోగులాంబ గద్వాల జిల్లా: 95539 55603
నారాయణపేట జిల్లా: 90109 62007
Office mail : advtmbnr@gmail.com